కర్నూలు । నంద్యాల
వార్త
24 ఆగస్టు , 2024 శనివారం పేజీలు 4

## మరోమారు తెరుచుకోనున్న శ్రీశైలం డ్యాం గేట్లు..



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు23, ప్రభాతావార్త**
శ్రీశైలం జలాశయం రెడియల్ క్రస్టుగేట్లను నేడు మరోమారు తెరిచేందుకు రిజర్వయర్ ఇంజనీర్లు సన్నద్దం అవుతున్నారు. డ్యాంకు వరద నీటి ఉధృతి పేరుగుతుండడంతో గరిష్టస్థాయి నీటినిల్వల అనంతరం అదికంగా డ్యాంకు వచ్చిచేరే వరద నీటిని డ్యాం క్రస్టుగేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయనున్నారు. వచ్చిచేరుతన్న వరద నీటిని ఇంజనీర్లు అంచనవేస్తున్నారు. వరద నీటితో జలాశయం నిడుకుండాల మారింది. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తొనికిసులాడుతుంది. ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 66,112 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 35,655 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 35,832 క్యూసేక్కుల నీరు, హంద్రి నుండి 250 క్యూసేక్కుల నీరు మొత్తం 1,37,849 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం శుక్రవారం 6గంటల సమయానికి 884.20 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 210.9946 టియంసిలుగా నమొదు అయింది. శ్రీశైలం నీలంసాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 31,250 క్యూసేక్కుల నీరు అదే విధంగా రెండవ జలవిధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 37,882 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వరద నీరు పేరుగుతుండడంతో క్రస్టుగేట్లను తెరిచేందుకు ఇంజనీర్లు సన్నద్దం అవుతున్నారు.

## అత్యవసర నిర్మాణాలకు.. ప్రాధాన్యత ఇవ్వండి

**-నగర మేయర్ బి వై రామయ్య**

**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 23, ప్రభాతవార్తః**
నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తు రహదారులు, మురుగు కాల్వల నిర్మాణాలను చేపట్టాలని నగర పాలక ఇంజనీరింగ్ విభాగపు అధికారులకు నగర మేయర్ బి వై రామయ్య అదేశించారు. శుక్రవారం 23వ వార్డు శ్రీరాంనగర్ నందు ఊట ఏర్పడి రహదారి మీద నీరుచేరి బురదమయంగా మారుతుందని నగర మేయర్‌కు స్థానికులు ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రభుత్వ క్వార్టర్స్ నుండి నీరు రహదారిపైకి వస్తున్నట్లు గుర్తించారు. వెంటనే డోజర్ తెప్పించి నీటిని తొలగించారు. ఊటనీరు బయటకు వస్తున్న ప్రదేశానికి చుట్టు మట్టికట్టతో అడ్డుకట్ట వేశారు. అనంతరం ఫోన్ ద్వారా మేయర్ డిఈ కృష్ణలతతో మాట్లాడారు. పక్కనున్న క్వార్టర్స్ నుండి నీరు ఊట రూపంలో బయటకు రహదారిపైకి వస్తున్నాయని క్వార్టర్స్ లోపల ఒక గుంత తవ్వితే సమస్య తాత్కాలికంగా పరిష్కారం అవుతుందని డిఈ వివరించారు. మేయర్ స్పందిస్తు సంబంధిత వ్యక్తులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని శాశ్వత పరిష్కారానికి మురుగుకాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదేశించారు. అత్యవసర రహదారులు మురుగుకాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదేశించారు. అత్యవసర రహదారులు, మురుగుకాల్వల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇవ్వండని మేయర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కటారి సురేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# కాలేజీలో విద్యార్థిని.. ఆత్మహత్యాయత్నం

- అధ్యాపకుల మందలింపుతో మనస్థాపం
- ఆ ఒత్తిడితో ఆత్మహత్యాయత్నం
- కేసు లేకుండా మూసేసిన పోలీసులు
- ఫిర్యాదు చేయలేదని తప్పించుకుంటున్న పోలీసులు

**నా వారే... నేను పెంచుతున్నాను... నేను చదివిస్తున్నాను... ఆత్మహత్య చేసుకునే స్థాయికి వేధిస్తాను... ఆత్మహత్యాయత్నం చేసినా పోలీసులకు ఫిర్యాదు చేయను... అంటే చెల్లుతుందా.. చట్టం ఒప్పుకుంటుందా... కర్నూల్ పోలీసుల చట్టం మాత్రం ఒప్పుకున్నట్లే ఉంది. ఒక కళాశాలలో ఒక విద్యార్థిని నాలుగవ అంతస్తుపై నుండి కిందకు దూకింది. అందుకు కారణం అక్కడి అధ్యాపకుల మందలింపుతో కూడిన ఒత్తిడి అని చెబుతున్నారు. ఆత్మహత్యాయత్నం చేసుకునే స్థాయిలో ఒత్తిడి తేవడం, ఒక విద్యాసంస్థలో ఎంతవరకు సమంజసం..? ఆ మేరకు ఆ విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేసింది. విషయం తెలిసినా పోలీసులు ఫిర్యాదు చేస్తే గాని కేసు లేదంటున్నారు. ఈ పరిస్థితిపై ప్రజా సంఘాలు హెచ్చార్సీని ఆశ్రయిస్తే...**

**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
కర్నూలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఒక ప్రముఖ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి చదువుతున్న విద్యార్థిని కళాశాలలో చదవు విషయంలో ఉన్న ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ విషయంలో బాధితురాలు ఫిర్యాదుకు (బాధ చెప్పుకోవడానికి) అవకాశం లేకుండా పోలీసులు కేసు క్లోజ్ చేశారు. కాదు కాదు.. కేసు నమోదు చేయలేదు. సదరు విద్యార్థిని ఈ మధ్యకాలంలో జరిగిన యూనిట్ టెస్ట్ పరీక్షల్లో కాపీయింగ్‌కు పాల్పడిందని, పైగా అధ్యాపకుల సంతకాన్ని ఫోర్జరీ చేసినందుకు మందలించామని సదరు సెయింట్ జోసఫ్ కళాశాల అధ్యాపకులు చెపుతున్నారు. ఇలాంటి సందర్భాలలో కౌన్సిలింగ్ ఇవ్వాలి.. తల్లిదండ్రులకు చెప్పాలి.. అప్పటికి మార్పు రాకపోతే టీసీ ఇచ్చి పంపించాలి. అంతేగాని మానసికంగా వేధించకూడదని మన విద్యా విధానం చెబుతోంది. కానీ ఇక్కడ మాత్రం ఆ విద్యార్థిని పరీక్షల్లో తప్పు చేసిందని అధ్యాపకులు మందలించారు. మందలించారు అంటే సరిపోతుందో లేక వేధించారు అనడం సరిపోతుందో తెలియని పరిస్థితి.

ఆత్మహత్యాయత్నంపై కేసు కాకుండా చూసిన విధానం మరింత చర్చనీయాంశమైంది. సదరు విద్యార్థిని కళాశాల భవనంలోని నాలుగవ అంతస్తు పై నుండి ఆత్మహత్య చేసుకోవాలని ఉద్దేశంతో కిందకు దూకింది. కిందపడ్డాక చలనం లేకుండా పడిపోయింది. వెంటనే అక్కడివారు బాలికను పక్కకు తీసుకొచ్చారు. చలనం లేకపోవడంతో ఆమెను లేపే ప్రయత్నం లేక సిపిఆర్ చేశారో తెలియదు. తర్వాత అక్కడి నుంచి తీసుకొని బయట ఉన్న వాహనంలో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆ సమయంలో అక్కడ ఉన్నవారు ఫోటోలు తీశారు. వీడియోలు తీశారు. అక్కడి వ్యక్తులు బలవంతంగా సెల్‌ఫోన్‌లు లాక్కున్నారు. సెల్ ఫోన్లు ఇవ్వని వారి చేతులు మెలితిప్పి వారి చేతిలో ఉన్న ఫోన్లో లాక్కొని అందులోని ఫోటోలు డిలీట్ చేశారు. ఈ విషయంలో దస్తగిరి అనే వ్యక్తి అక్కడే ఉన్నాడు అతని సెల్ ఫోన్ సైతం లాక్కొని ఫోటోలు డిలీట్ చేశారు. కాగా సదరు బాలికను ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు చికిత్స ఇచ్చే ముందు (ఎంఎల్‌సీ) మెడికో లీగల్ కేసు ఫైల్ చేయించారు. ఎమ్మెల్సీ ఆధారంగా విచారించాల్సిన పోలీసులు విచారణ లేదంటూ ఆపేశారు. అందుకు కారణం బాధితురాలు తరపున ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు. సాధారణంగా ఆత్మహత్యాయత్నం చేస్తే చేసిన వారిపై కేసు నమోదు చేస్తారు. అలా కాదంటే వారి ఆత్మహత్యకు కారకులైన వారిపై కేసు నమోదు చేస్తారు. ఇక్కడ ఆ రెండు లేవు. ఇంకా ఇక్కడ మరి కొన్ని ఉన్న అనుమానాలున్నాయి. నాలుగు అంతస్తులపై నుండి బాలిక కింద పడితే ఎలాంటి గాయాలు కాలేదా..? అనే ప్రశ్న వినిపిస్తోంది. ఒక దశలో పైనుంచి దూకిన బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో.. ఆ విషయం బయటకు తెలిస్తే కళాశాల ఇమేజ్ దెబ్బతింటుందని ఎవరికి తెలియకుండా దాచారని చర్చ జరుగుతోంది. కేసును తప్పుదారి పట్టించేందుకు కళాశాలలో డ్రైవర్ గా పనిచేసే వ్యక్తి కుమార్తెను బాధితురాలు స్థానంలో మరో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారని అనే వాదన ఉంది. విద్యార్థిని ఆత్మహత్య విషయంలో ప్రజల్లో రేగిన అనుమానాలపై పోలీసులు స్పష్టత ఇవ్వలేకపోవడంతో... పోలీస్ శాఖ పనితీరుపై అనుమానాలు రేగుతున్నాయి.

**వివరణ :** ఈ విషయంపై కర్నూలు టూటౌన్ ఇన్స్‌పెక్టర్ నాగరాజారావును వివరణ కోరగా... విద్యార్థిని ఆత్మహత్యాత్నం చేసుకోవడం వాస్తవమేనన్నారు. అయితే ఆ విషయంపై విద్యార్థిని తల్లిదండ్రులు కాని ఇతరులు కాని ఫిర్యాదు చేయకపోవడంతో.. కేసు నమోదు చేయలేనది వివరించారు.

## హాలహర్వి నుండి చింతకుంట మీదుగా బళ్లారికి వెళ్లే హైవేని పరిశీలించిన ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు రూరల్, ఆగస్టు23, ప్రభాతవార్త:**
ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం చింతకుంట దగ్గర ఉన్న వంతెన తెగిపోవడంతో వంతెనను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొని ్న సంవత్సరాలుగా హాలహర్వి నుంచి చింతకుంట మీదుగా బళ్లారికి రాకపోకలు చేసే వాహనదారులు, ప్రయాణికులు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో వాహనాలు, ప్రయాణికులు ఎక్కడిక్కడే నిలిచిపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నరన్నారు. ఇదే విషయం పై గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన మంత్రి మోడీకి తమ ఎంపిల ద్వారా బళ్లారి చింతకుంట రహదారి పై ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపినా ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడే లేరన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చింతకుంట నుండి అటు బళ్లారి ఇటు ఆలూరు వరకు ఉన్న సమస్య తీరుస్తారని ప్రజలు ఆశగా చూస్తున్నారన్నారు. ఈ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.



## రూ.2కోట్లతో కరివేన గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**- ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**
**: గ్రామ సభకు హజరైన ఎంఎల్‌ఏ బుడ్డా**
**: ప్రజల అభివృద్ధి సంక్షేమంతోనే టిడిపి ప్రభుత్వం**

**ఆత్మకూరు, ఆగస్టు23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ప్రజా అభివృద్ధి సంక్షేమంతోనే టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తాందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం మన పంచాయతీ మన సాధికారిత గ్రామ సభకు ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. ముందుగా గ్రామ నాయకులు గజమాలతో భారీగా సత్కారం చేశారు. జ్యోతి ప్రజ్వలన వెలగించి కార్యక్రమాని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ కరివేన గ్రామ పంచాయతీకి రూ. 2కోట్లతో అభివృద్ధి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహత్మగాంధీ జాతీయ గ్రామీణ హమీ పథకం క్రింద సబ్సిడి వచ్చే ఉద్యాన వన మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకునే విదంగా ముందు ఉండాలని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి పాటుపడిన రైతన్నల అభివృద్ధి కోసం పంటలకు సాగునీరు అందించే విదంగా కృషి చేస్తానని హమీ ఇచ్చారు. ఆత్మకూరు పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస ్య శాశ్విత పరిష్కారం కోసం రూ.116కోట్లతో పునరద్దరణ పనులు మళ్లీ కొనసాగించే విదంగా ముందుకు వెళ్తూన్నామని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కరమే దిశగా ముందుకు వెళ్తూన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు యుగందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మాణిక్యమ ్మ, ఎంపిపి తిరుపాలమ్మ, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, శ్రీశైల దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, గ్రామ నాయకులు దినకర్‌రావు, ఆర్.రవినాయక్, కొండలరావు, ఓబులేసు, నాగేంద్ర, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాలదాసు, ఎంపిడిఓ మోహన్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ఏఈ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం తలనీలాలకట్ట అవినీతికి.. చెక్కుపెట్టేవారేవరు..?

**: చెయ్యి తడపనిదే..? నౌకరి దక్కదు..?**
**: యూనియన్ నాయకుల తీరుపై క్షురకుల్లో అసమ్మతి..?**




**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు23, ప్రభాతవార్త**
శివ... శివా ఓ శ్రీశైల మల్లన్న శ్రీశైలం తలనీలాల కట్టలో ఈఅవినీతి లీలలు ఏమిటిస్వామి..? చెయ్యి తడపనిదే..? నౌకరి దక్కదంటూ..? అడ్డు, అదుపులేకుండా లక్షా లాది రూపాయల దందాకు తేరలేపుతున్నట్లు క్షేత్రంలో పనిచేసే క్షురకుల్లో పుకార్లు శికార్లు చేస్తున్నాయి. యూనియన్ నాయకుల తీరుపై క్షురకుల్లో అసమ్మతి రాగం ఊపందుకోవడం చర్చానీయాంశంగా మారింది. కళ్యాణ కట్టలో విధులను నిర్వర్తిసు ్త ఇంటిపెద్దను కోల్పోయిన బాదిత కుటుంబాలను సైతం వదలకుండా మీకు ఉపాది కావాలంటే రోక్కం చెల్లించనిదే నౌకరి అవకాశం ఉండదని తెల్చిచేప్పడంపై బాదిత కుటుంబాలు వాపోతున్నారు. ఈ సంభాషణ చరవాణిలో రికార్డు కావడం స్థానిక క్షురకుల్లో వైరల్‌గా మారింది. అదరించి అ కుటుంబంకు భరోసా ఇవ్వాలి ్సన సాటి క్షురకుల పెద్దలు పైకం ముట్టనిదే పనికాదని సంబందింత, పై అధికారులకు రూకలు ముట్టజేప్పాలని తలాఇంత పంచుతేనే పనిలోకి తీసుకుంటారని చెప్పడం ఎంత వరకు సమంజసం అంటున్నారు కొందరు క్షురకులు. వివారాల్లోకి వెళితే దేవస్థానం కళ్యాణకట్టలో రమారమి 128 మంది వరకు నాయిబ్రాహ్మణులు విధులను నిర్వర్తిస్తున్నారు. అందులో పనిచేసే ఎవరైన నాయిబ్రాహ్మణుడు అనారోగ్య కారణాల చేత మరణించడం ఏమైన జరిగితే ఇదే అదునుగా బావించి చనిపోయిన వారి కుటుంబంలో ఎవరైన విధుల్లో చేరాలంటే పెద్ద మొత్తం అంటే లక్షాలాది రుపాయాలు రోక్కం ఇవ్వాలని యూనియన్ నాయకులు డిమాండు చేస్తున్నారని బాదితుల కుటుంబాలు, క్షురకులు కోడైకూస్తూన్నారు. సాటి క్షురకుల అవసరాలను అదును చేసుకోని ఇటువంటి దందాలకు పాల్పపడడం యూనియన్ పెద్దలకు పరిపాటిగా మారిందని పేరు చెప్పుకోని కొందరు తమ అవేదనను వెల్లబుచ్చుతున్నారు. నాయకులము అని చలామణి అవుతూ సాటి వారిపై పెత్తనం చేసు ్త నోరు మేదిపితే బెదిరింపులకు దిగుతునా ్నరన్నా ఆరోపణలు కూడా లేకపోలేదు. నాయకుల తీరుకు విసిగిపోతున్న కొందరు జరుగుతున్న ఉధంతంపై ఎవరికైన చెప్పుకుంటే ఉపాది పోతుందనే భయంతో ఎన్నాళ్లీ ఈ అగడాలు స్వామి అని విసిగిపోతున్నట్లు తెలుస్తుంది. ఈ తతంగం అంతా దేవస్థానం అధికారులకు తెలిసే జరుగుతుందా...?అన్న ప్రశ్నకు ఎటు తేల్చుకోలేని అయేమయ పరిస్థితులు నెలకోని ఉన్నాయి. ఇటివలి కాలంలో యూనియన్ కూడా మార్పులు చేసుకున్నా కూడా పాత సీసాలో క్రొత్త సారా పోసినట్లుగానే అన్న సామేతలా మీ బాటలోనే మేము అంటూ వ్యవహరికం చేయడం కొందరి క్షురకుల్లో అసమ్మతి సేగలు రేపుతున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. దోందు దోందే అన్నట్లు క్షురకులు చర్చించుకోవడం గమనార్హం. ఈ పెద్దలు వ్యవహరించే తీరులో లోగుట్టు బాగస్వాములు ఎంత మంది...? ఎవరేవరి వాట ఎంత...?అన్నది నిగ్గుతెలా ్చల్సి ఉంది. క్షురకుల నాయకుల తీరుపై దేవస్థానం పాలనాధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలు ఏమైన నిగ్గు తేలితే చర్యలు తీసుకుంటే బాగుటుందని పలువురు క్షురకులు కోరుతున్నారు.

**యూనియన్ నాయకుల వివరణ:** కళా ్యణకట్టలో యూనియన్ నాయకులుగా చలామణి అవుతున్న పాత, కోత్త నాయకులను జరుగుతున్న విషయంపై పలుకరించగా చనిపోయిన భాదిత కుటుంబంకు మేము యూనియన్ తరుపున సహకారం చేయడం జరిగిందన్నారు. కుటుంబంలో మరోకరు చేరాడానికి అవకాశం కల్పించేందుకు ఎంతో, కంత ఖర్చుపెట్టుకుంటే పని అవుతుందని మాత్రమే తెలియపరచడం జరిగిందని యూనియన్ నాయకులు తెలపడం వారు చేప్పకనే చెప్పు గుట్ట బయటపెట్టటం గమనార్హం. చరవాణీ సంభాషణాపై కూడా బాదీతులతో చరి ్చంచడం జరిగిందని చెప్పారు.

దేవస్థానం ఈఓ వివరణ:-కళ్యాణకట్టలో జరుగుతున్న విషాయాలపై శ్రీశైలదేవస్థానం ఈఓ వివరణ కొరేందుకు ప్రభాతవార్త చరవానీ ద్వారా ప్రయత్నించగా ఎంతసేపటికి చరవాణి సంభాషణకు సహకరించలేదు.

## నంద్యాల మున్సుపాల్టిలో కొనసాగుతున్న.. సస్పెండ్‌ల పర్వం?

**: మరో ఇద్దరు కీలక శాఖాదిపతులపై వేటు రంగం సిద్ధం?**

**నంద్యాల, ఆగస్టు 23, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాష్ట్ర మంతటా నిర్లక్ష్యం వహించే అదికారుల గుండెల్లో దడ పుట్టిందో లేదో కాని నంద్యాల మున్సుపాల్టిలో పని చేస్తున్న పని దొంగలకు, అలాగే ప్రజలను పీడించే అదికారులకు, వసూళ్ల రాయుళ్లకు మాత్రమే దడ పుట్టిస్తుంది. అందులో బాగంగా నంద్యాల మున్సుపాల్టిలో అదికారుల సస్పెండ్ల పర్వము కొనసాగుతుంది. మొన్న ముగ్గురు సస్పెండు చేయగా గతంలోనే ఇద్దరు శాఖాదికారుల బదలీలు జరిగాయి. ఇక మరో ఇద్దరి వంతు వచ్చినట్లు కనిపిస్తుందో. నంద్యాలకు మున్సుపల్ అదికారిగా నిరంజన్‌రెడ్డి ఇచ్చినప్పటి నుండి అపరేషన్ ప్రారంభించినట్లు కనిపిస్తుంది. మొదటి గత అదికారుల లాగే ఈయన అదే కేటగిరిలోకి వస్తారు అని అందరు ఊహించారు కాని అయన నెమ్మదిగా తన అపరేషన్‌ను ప్రారంబించారిన ఎవరు కనుగొన లేక పోయారు. ముగు ్గరుపై అపరేషన్ వేటు పడే సరికి ఓహో నిరంజన్‌రెడ్డా మజాకా అని నంద్యాల ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో ఇద్దరు కీలక శాఖాదిపతుల మీద వేటు మొత ్తం రంగము సిద్ధం చేశారనే విస్వసీయంగా తెలుస్తోంది, అయితే అ ఉత్తర్వుల కాపీలు అమరావతి నుండి రావడానికి కొద్దిగా సమయంలో పట్టుతుందని సమాచారము. సమయం అంటే నెలల తరబడి కాదండోయ్ రెండు మూడు రోజుల్లోనే తేలనుంది. మున్సుపాల్టిలో కీలక అదికారి ఒకరు పర్వే శాఖలో కీలక అదిపతి ఒక్కరిపై వేటు పడే అవకాశము ఉన్నట్లు సమాచారము. మున్సుపాల్టిలో ఒకరి తర్వాత మరొకరిపై వేటు వస్తుండటముతో ఈయన వచ్చినప్పటి నుండి అదే పనిలో ఉన్నట్లు సమాచారము. అయితే గతంలో ఇక్కడ పని చేస్తున్న అసిసెంట్టు కమీషనరు, మేనేజరుతో పాటు ఇటీవల సస్పెండు అయిన రెవెన్యూఅదికారి రెవెన్యూ ఇస్పెక్టరు, కుర్చీలు ఖాళీగా దర్శనము ఇస్తున్నాయి. దీనికి తోడుగురువారము తాతా ్కలిక ఉద్యోగి అయిన మున్నీరు బాషను విదుల నుండి తప్పించారు. ఈ నెల అఖరున మున్సుపల్ ఇంజనీరు, ఏసిపి, ఇద్దరు డిప్యూటి ఇంజనీర్లు బదలీ చేయించుకుంటునట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నంద్యాలలో ఖాళీ స్థలము తెచ్చిన వివాదము ఎంత మంది అదికారుల మెడకు చుట్టుకుంటుందో అనే అనుమానము అదికారులను పట్టిపీడిస్తుంది.




## తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద

**హాలహర్వి, ఆగస్టు23, ప్రభాతవార్త;** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం కొనసాగు తోందని డ్యాం అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయానికి వరదనీరు భారీగా వస్తున్నాయి. శుక్రవారం డ్యాంకు 37,489 క్యూసెక్కుల నీరు వస్తుందని డ్యాం అధికారులు తెలిపారు. డ్యాంలో 83.25 టీఎంసీల నీరునిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు.



## గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే గ్రామ సభల నిర్వహణ

**: జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష**

**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా కర్నూల్ మండలం గార్గేయపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో కలెక్టర్, కర్నూల్ ఎంపీ బస్తి పాటు నాగరాజు, కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభలో సిసి రోడ్స్ సిసి డ్రైన్ వర్క్స్ సంబంధించి నాలుగు కోట్ల 67 లక్షల పనులకు తీర్మానం చేశామని ఇది కాకుండా అదనంగా స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ అంగన్వాడీ భవనం పశు వైద్యశాల కావాలని ఈ గ్రామ సభలో ప్రజలు కోరుతున్నారని వాటిని కూడా ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కర్నూల్ పార్లమెంట్ ఎంపీ బస్తి పాటు నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సభలో నిర్వహించటం గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ధ్యేయం తో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా కర్నూల్ పార్లమెంటు పరిధిలో రెవెన్యూ సమస్యల పైన కంప్యూటర్ అడంగల్, ఆర్. ఓ. ఆర్. సమస్యలు రైతులను ఎక్కువగా ఇబ్బందులు గురి చేస్తున్నాయని వీటన్నిటికీ అతి తొందరలోనే పరిష్కారం చూపుతామని వారు అన్నారు.



ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే గ్రామపంచాయతీ అభివృద్ధి చాలా కీలకమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది సమయంలోనే మా నియోజక వర్గానికి 8 కోట్లు కేటాయించారని ఈ 8 కోట్లను ఒక్కొక్క మండలానికి రెండు కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చెల్లా కళ్యాణి జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డ్వామా పి.డి అమర్నాథ్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు గ్రామ సర్పంచ్ సోమేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజికాల్వలు లేక మురుగుతున్న ఇందిరానగర్ కాలనీ ప్రజలు

**: విష స్వరాలు, దుర్వాసనతో దళితుల జీవితాలు**
**: మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన మాగోడు విన్నడం లేదు**
**: డ్రైనేజి కాల్వలు లేకపోవడంతో ఇళ్లమధ్యలోనే మురుగుతున్న వర్షపునీరు**





**ఆత్మకూరు, ఆగస్టు23, ప్రభాతవార్త:** వర్షాకాలంలో డ్రైనేజి కాల్వలు లేక మురుగునీటిలోనే మురుగుతున్న కాలనీ ప్రజలు రాత్రివేళ సమయంలో విష స్వరాలు దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పాలకులు, అధికార యంత్రాంగం తక్షణమే ప్రత్యేక చొరవ తీసుకోని డ్రైనేజి కాల్వల ద్వారా వర్షపునీటిని తొలగించే విదంగా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని దుర్వాసన మద్య జీవనం కొనసాగుతున్న దళితుల సమస్యలపై ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుంచి డ్రైనేజి సమస్య ఉండడతో వర్షపునీరు ఇళ్ళమద్యలోనే నిలచి ఆకుపచ్చ రంగులో మారీ దోమలకు నిలయంగా ఉందని చెప్పవచ్చు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల అభివృద్ధిపై ముందుకు వె ళ్ళా న్న నేపధ్యంలో పట్టణానికి నడిబొడ్డున్న ఉన్న ఇందిరానగర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజి పనులను చేపట్టే విదంగా అధికార యంత్రాంగం ముందుకు వెళ్లాలని కాలనీ వాసులు చెబుతున్నారు. ప్రధాన రహదారిపై వర్షపునీరు డ్రైనేజి కాల్వలో వెళ్లకుండా ఇళ్ళమద్యలోనే ఉండడంతో రాత్రివేళ సమయంలో పురుగులు, చేపలను, దోమలను తినేందుకు విష స్వరాలు ఇళ్ళమద్యలోకి వస్తున్నాయని కాలనీ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. అదే కాలనీలో మరో చోట పక్షుల రెట్టా విపరీతమైన దోమలు మురికివాడలకు నిలయంగా ఇందిరానగర్ కాలనీ ఉందని చెప్పవచ్చు. కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి పక్కన ఈ కాలనీ ఉండడం అందరికి తెలిసిన విషయమే. అయితే వర్షాకాలం వచ్చిందంటే పంట పొలాలోని నుంచి వచ్చే వర్షపు నీరు అంతా ఈ ఇందిరానగర్ కాలనీలోనే కాల్వల ద్వారా వెళ్లాల్సి ఉంది. గతంలో డ్రైనేజి నీళ్లు తొలగించేందుకు మోటరులతో బయటికి పంపించే వారు. మున్సిపాలిటిలో బడ్జెట్ కొరత ఏర్పడిందో ఏమో కానీ ఇళ్లమద్యలోనే వర్షపునీరు మురుగు నిల్వడడంతో పగలు పూట దుర్వాసన, రాత్రి సమయంలో విషస్వరాలతో మగుతున్న ఇందిరానగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ కాలనీ ప్రజలు వాపోతున్నారు.

**కాలనీ వాసి కటారి బాగ్యమ్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ..** రాత్రివేళ సమయంలో వర్షపునీరు డ్రైనేజికాల్వల ద్వార వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో విష స్వరాలు మా ఇళ్ళమద్యలో వస్తూ రోడ్డు మీద నీటిపై ఉంటున్నాయని ఇందిరానగర్ కాలనీ వాసి కటారి బాగ్యమ్మ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ విషయాని ఆత్మకూరు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పలితం లేదని వివరించారు.

మా కాలనీ సమస్యలు అధికారులు పరిష్కరించండి గ్రేసమ్మ.. వర్షాకాలం వచ్చిందంటే భయంతో ఇళ్ళమద్యలోనే జీవనం కొనసాగించాల్సి ఉందని గుర్తు చేశారు. దోమలు, విష పూరితమైన స్వరాలు వయస్సు మీద పడ్డా వృద్దులు ఈ రహదారిపైనే నడవాల్సి ఉందని గుర్తు చేశారు. సంవత్సరాల తరబడి డ్రైనేజి కాల్వలు లేక కాలనీ ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ విషయాని అధికార యంత్రాంగం దృష్టిలో ఉంచుకోని మా కాలనీ సమస్యలు అధికారులు పరిష్కరించాలని గ్రేసమ్మ తెలిపారు.

ఎన్నిసార్లు చెప్పిన అధికారులు స్పందించడం లేదు... ఇందిరానగర్ కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలపై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఫలితం శూన్యంగా మారిందని ఆ కాలనీ సీనియర్ సామాజిక వేత ఎంఎస్ ఏడి.రావు తెలిపారు. వర్షాకాలంలో డ్రైనేజి కాల్వలు లేక మురుగునీటిలోనే దళితుల జీవనం కొనసాగుతుందని గుర్తు చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మా కాలనీ సమస్యలు పరిష్కరించే విదంగా ముందుకు రావాలన్నారు.

కాలనీలో వృద్దులు, మహిళలు, చిన్న పిల్లలకు రాత్రివేళ ప్రాణపాయం... మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మురహరి దాసు.. ఎడతెరిపి లేని వర్షాలతో ఇందిరానగర్ కాలనీ పంట పొలాలకు చివరగా ఉండడంతో మార్కెట్ యార్డు నుంచి అధికంగా వస్తున్న వర్షపునీరు కాలనీ మద్యలో నిలచి డ్రైనేజి కాల్వలు లేకపోవడంతో వృద్దులకు, మహిళలకు చిన్నపిల్లలకు రాత్రివేళ సమయంలో ప్రాణపాయం జరిగే విదంగా ప్రమాదం పొంచిఉందని మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మురహరిదాసు తెలిపారు.

# ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**నంద్యాల టెక్కె, 23 ఆగష్టు, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీఓ కార్యాలయ ఏఓ షాన్ పిలుపునిచ్చారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153 జయంతిని పురస్కరించుకుని నంద్యాల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా చేస్తున్న ప్రదర్శనలో గుండెచూపిన ధీరోదాత్తుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పనిచేశారన్నారు. ప్రకాశం పంతులుకు ఆంధ్రకేసరి అన్న బిరుదుతో పాటు ఒంగోలు జిల్లాను ప్రకాశం జిల్లాగా నామకరణం చేశారని తెలిపారు. ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరయోధునిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా పేరు గడించారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం, డీఎల్‌పీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమీకృత హాస్టల్‌ను తనిఖీ చేసిన డిఈవో..

**కోసిగి, ఆగస్టు 23, ప్రభాతవార్త**



కోసిగిలోని సమీకృత హాస్టల్‌ను జిల్లా విద్యాధికారి శామ్యూల్ తనిఖీ చేసారు.. శుక్రవారం సాయంత్రం డీఈవో శామ్యూల్ కోసిగికివచ్చారు..మండల విద్యాధికారి మొయినుద్దీన్, కౌతాళం ఎంఈవో-2 శోభారాణిలతో కలసి ఆయన హాస్టల్‌ను పరిశీలించారు.. హాస్టల్‌లోని ఉంటున్న పిల్లలను యోగాక్షేమాలు అడిగి తెలుసుకునా న్నరు.. ముఖ్యంగా హాస్టల్‌లో అందిస్తున్న భోజనం ఎలా ఉందిఅంటూ అడిగారు.. ఇక ప్రభుత్వం అందిస్తున్న టెక్ట్‌పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు గురించి అందరికి అందాయా అంటూ అడిగి తెలుసుకునా న్నరు.. కొంత మంది విద్యార్థులు తమకు పుస్తకాలు రాలేదని, పదో తరగతి పిల్లలకు అసలు రాలేదని అంతేకాక యూనిఫామ్‌లు కూడా అందలేదని, తమ కాళ్లకు పట్టని బూట్లను ఇచ్చారని హాస్టల్ విద్యార్థులు డీఈవో దృష్టికి తీసుకొచ్చారు..దీంతో ఆయన ఈ విషయం తమకు ఎందుకు తెలియజేయలేదని వాకాబు చేసారు..జిల్లా అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదుఅని ఏంఈవోలను అడిగారు.. వీటికి సంబందించిన ఎంఈవో-2 అక్కడ లేకపోవడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలగురించి తమ కార్యాలయానికి సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించినట్లు తెలుసుకున్నారు..ఇక వారు ఎలా చదువుతునా న్నరోఅందరిని అడిగి కొన్ని ప్రశ్నలు వేసి తెలుసుకునా న్నరు..భోజనశాలలోకి వెళ్లి తయారు చేసిన భోజనాన్ని పరిశీలించి కొద్దిగా అన్నంతిని రుచి చూసారు.. బాగుందని సంతృప్తి చెందారు.. ప్రతి రోజు ఉదయం పూట టిఫిన్, రాత్రి వేళలో భోజనం సరిగా పెడుతునా న్నరాఅంటూ పిల్లలను అడిగి తెసుకుని వారు చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందారు..రానున్న పదో తరగతి పరీక్షలలో అందరుమంచి మార్కులు సాధించి కోసిగికి పేరు తీసుకురావాలని సూచించారు..

**విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎంఈవో-2పై చర్యలు:డిఈవో..**

విద్యార్థులకు అవసరమైన స్టడి మెటీరియల్‌ను అందించడంలో నిర్లక్ష్యం వహించిన ఎంఈవో-2 నాగేశప్పపై చర్యలు తీసుకుంటామనిడీఈవో శామ్యూల్ తెలిపారు.. పుస్తకాలు తక్కువ వచ్చిన విషయాన్ని తమ కార్యాలయానికి సమాచారం అందించలేదన్నారు..అలాగేరవాణాభత్యంను మండలంలోని ఉపాధ్యాయులకు అందించలేదని ఉపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి శాఖపరమైనచర్యలకు షిఫారస్ చేసారు..విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని తప్పకుండా చర్యలు ఉంటాయనితెలిపారు..దీంతో ఎంఈవో-2 నాగేశప్పపై చర్యలకు షోకాజ్ నోటీసులు తయారు చేయాలని డీఈవో కార్యాలయ సిబ్బందికిసూచించారు.. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కోటీశ్వరరావు, ఉపాధ్యాయులు రాజమౌళి, సీఆర్‌పీలు ఉసేని, ఎంఐసీ వీరారెడ్డి,నరేంద్రకుమార్, ఓబులేసు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి, తదితర సిబ్బంది పాల్గొనా న్నరు..

# హంద్రినీవా కాలువకు పగుళ్లు



**క్రిష్ణగిరి, ఆగస్టు23, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు క్రిష్ణగిరి సమీపంలోని కాలువ వద్ద వర్షం నీళ్లు పారి కాలువకు గండ్లు ఏర్పడ్డాయి.సమీపంలోని పొలాల రైతులు హంద్రినీవా అధికారులకు సమాచారం అందించారు.వారు శుక్రవారం కాలువ వెంట వెళ్లి పరిశీలించారు.వీటికి త్వరలో నే మరమ్మత్తులు చేస్తామన్నారు.దీని వలన ప్రదాన కాలువకు ఎటువంటి ఇబ్బందులు లేవ న్నారు.

# కొలిమిగుండ్ల గ్రామసభలో సమస్యల అర్జీ



**కొలిమిగుండ్ల, ఆగస్టు23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో టీడీపీ నాయకులు పలు సమస్యల పై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉపాధి పనులు చేపట్టాల్సిన విధానంతోపాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. శాంతినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో అడ్డుగా ఉన్న నీటితొట్టి మరియు బంకులను తొలగించాలని టీడీపీ నాయకులు నాగేశ్వరరెడ్డి, ఉలువల నరసింహుడు, చంద్రమోహన్, జనసేన పెద్దయ్యలు అధికారులు అర్జీ అందజేశారు.

# కున్నారుకు రూ.19 కోట్లతో తాగునీటి పథకం మంజూరు

-వారం రోజులలోపు శంకుస్థాపన -గ్రామ సభలో బీవీ ప్రకటన



**గోనెగండ్ల ఆగస్టు 23 ప్రభాతవార్త :** కున్నారు గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించేందుకు గాను ప్రత్యేకంగా రూ.19 కోట్లతో తాగునీటి పథకంను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని కున్నారు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామ సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి హాజరయ్యారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ కున్నారు గ్రామంలో తాగునీటి పథకం శంకుస్థాపన కార్యక్రమాన్ని వారం రోజులలోపు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈపథకంకు గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి ఫిల్టర్ నీటిని అందిస్తామన్నారు.వైసీపీ పాలనలో ఆ పార్టీ సర్పంచ్‌లే నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని జగన్‌ను వారే విమర్శించారని ఆయన అన్నారు.వైసీపీ పాలన ఐదేళ్లలో అధికారులు గాని ఎమ్మెల్యే గాని గ్రామాల వైపుకన్నెత్తి చూడలేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలను అభివృద్ధి చేయాలని తలచి చంద్రబాబునాయుడు స్వర్ణగ్రామాల పేరుతో మళ్లి గ్రామాలకు మహర్థశ పట్టిందన్నారు.రూ.4500 కోట్లు జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను గ్రామాల అభివృద్ధికి అనుసంధానం చేశారని దీంతో రాష్ట్రంలోని 13500 గ్రామాలు అభివృద్ధి పథకంలో నిలుస్తాయన్నారు.సీసీరోడ్డులు,డ్రైనేజీలు,వీదిదీపాల సమస్య తాగునీటి సమస్య తీరనుందాన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం ఈ గ్రామ సభలు ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జన్మభూమి తరహాలో గ్రామాల అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు.ఏమైన గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులకు తెలిపాలని వారు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి,ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,రాంపురం రఫిక్,పలు శాఖల అధికారులు,టీడీపీ

# రేమడూరులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు అధికారుల అనుమతి

**కర్నూలు విద్య, ఆగష్టు 23, ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రేమడూరు కల్లూరు ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఈనెల 26న ఊరేగింపు వేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను ఉలిందకొండ సబ్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయకు అందించి అనుమతి కోరి ఆహ్వానం పలికారు. ఈసందర భంగా పోలీస్ వారు అనుమతించి తప్పక హాజరవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రేమడూరు ఉత్సవ కల్లూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు ఓబులేసు, పురుషోత్తమ్, శేషయ్య, ఈశ్వరయ్య, సుధాకర్, శివ, చైతన్య, హార్షవర్ధన్‌రెడ్డి, ఓబులేసు, రేమడూరు గ్రామ సభ్యులు మద్దిలేటి, నాగిరెడ్డి, రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

-జిల్లా కలెక్టరు రంజిత్ బాషా



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాష అదేశించారు. శుక్రవారం ఆయన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. రోజుకు ఎన్ని ఓపిలు వస్తున్నాయి, ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుతున్నాయా, ప్రాథమిక ఆసుపత్రుల్లో గ్లూకోస్ మీటర్లు ఉన్నాయా ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకం కింద గర్భిణి స్త్రీలకు ప్రసవం తరువాత అందజేస్తున్న ఆర్థిక ప్రోత్సాహం పురోగతి గురించి వైద్యుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ ఫార్మసీని పరిశీలించారు. రోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారో, డెంగ్యూ, మలేరియా కేసుల్లో నమోదు ఫార్మసిలో మందుల నిల్వ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెడికల్ అఫీసరును అదేశించారు. అనంతరం బాలుర వసతి గృహాన్నితనిఖీచేసిన జిల్లా కలెక్టరు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నభోజన అమలును పరిశీలించారు. అన్నం, పప్పు, గుడ్డు, చిక్కిల నాణ్యత పరిశీలించారు. పాఠశాల అవరణలో రాత్రి సమయాల్లో బయట వ్యక్తులు వచ్చి మద్యం సేవించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిరోజు పాఠశాల పరిసరాల్లో పెట్రోలింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు పోలీసు అధికారులను అదేశించారు.

# జిల్లాకు 1.70లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం

-డీఏఓ మురళీకృష్ణ



**నంద్యాల టెక్కె, 23 ఆగష్టు, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో సుమారు 2.36లక్షల హెక్టార్లలో సాగు చేసిన వివిధ పంటలకు 1.70లక్షల మెట్రిక్ టను న్నల ఎరువులు అవసరమవుతాయని జిల్లా వ్యవసా యాధికారి (డీఏఓ) వైవీ.మురళీకృష్ణ తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి కార్యా లయంలో శుక్రవారం ఎరువుల కంపెనీ సేల్స్ ఆఫీసర్స్, హ్యాండ్లింగ్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఏఓ మాట్లాడుతూ జిల్లాకు అవసరమైన ఎరువులను వ్యాగన్ల ద్వారా తెప్పించాలని,ఎరువుల వ్యాగన్లలో ప్రైవేట్ డీలర్లకు, మార్క్‌ఫెడ్, పీఏసీఎస్‌ల అవసరాలకు అనుగుణంగా కేటాయించాలన్నారు. వ్యాగన్లు రావడానికి రెండు మూడురోజుల ముందే సమాచారం మండల వ్యవసాయ అధికారి (రేక్)కి సమాచారం ఇవ్వాలని రేక్ వచ్చిన మరుసటిరోజే వాస్తవ పంపిణీ నివేదిక అందజేయాలని ఆదేశించారు. దుకాణ యజమానులు ఎరువుల కొరత సృష్టించినా, అధిక ధరలను అమ్మకాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఏఓ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏడీఏ రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు, సాంకేతిక సహాయకులు కళ్యాణ్ కుమార్, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో పెద్దరంగన్న మృతి

**గోనెగండ్ల ఆగస్టు 23 ప్రభాతవార్త**

అనుమానాస్పద స్థితిలో ఆస్పరి మండలం వలగొండ గ్రామానికి చెందిన కురువ పెద్ద రంగన్న (46) చిన్నమరివీడు గ్రామంలో దస్తగిరయ్యా పూజారి కాశీంస్వామి దర్గా దగ్గర మృతి చెందాడు.మృతి సంబందించిన పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మృతుని భార్య ఈశ్వరమ్మ తెలిపిన వివరాల మేరకు వలగొండ గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు గత కొన్ని నెలలుగా కళ్ల నొప్పులు ఉండేవి పలు చోట్ల వైద్య చికిత్సలు చేయించినప్పటికి వ్యాధి నయం కాలేదు.అయితే వారి సమీప బంధువు నాగరాజు అనే వ్యక్తి పెద్ద రంగన్నతో కలిసి మా బంధువులకు కూడా ఇలానే నోప్పులు ఉండేవి అయితే గోనెగండ్ల మండలం చిన్నమరివీడు గ్రామానికి చెందిన దస్తగిరయ్య పూజారి కాశీంస్వామి పూజలు చేసి వ్యాధి నయం చేస్తాడని చెప్పడంతో నాగరాజు,పెద్ద రంగన్న ఈశ్వరమ్మలు కలసి చిన్నమరివీడు గ్రామానికి వచ్చి కాశీంస్వామిని కలిశారు.ఆయన ఏడు వారాలు దర్గాకు తిరగాలని చెప్పాడు.దీంతో వారు నాలుగు వారులు తిరిగారు అయినపటికి నోప్పులు తగ్గలేదు.కాశీంస్వామి దగ్గరకు వెళ్లి నొప్పులు తగ్గలేదని చెప్పారు.కాశీంస్వామి మీ ఇంటి దగ్గరకు వచ్చి పూజలు చేస్తాను కొంత డబ్బు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు.అందుకు గాను డబ్బును కూడా ఇచ్చారు.20వతేది కాశింస్వామి,బోదేపాడు గ్రామానికి చెందిన ప్రభాకర్,నెల్లిబండ గ్రామానికి చెందిన శివ మరియు నాగరాజులు కలసి వలగొండ గ్రామానికి వెళ్లి ఈశ్వరమ్మ ఇంట్లో 40 చోట్ల గుంతలు తవ్వి ప్రత్యేక పూజలు చేశారు.21వతేదిన సాయంత్రం ఈశ్వరమ్మ భర్త పెద్ద రంగన్నకు గొంతునొప్పి,ఛాతి నొప్పి ఎక్కువగా వచ్చింది.దీంతో ఈశ్వరమ్మ కాశింస్వామికి పోన్ చేసి తన భర్తకు ఇలా నొప్పులు వచ్చాయని చెప్పింది కాశింస్వామి భార్యభర్తలను ఇద్దరిని చిన్నమరివీడు గ్రామానికి రమ్మని చెప్పాడు.దీంతో వారు 22వ తేది గురువారం చిన్నమరివీడు గ్రామంలోని దస్తగిరయ్య స్వామి దర్గా దగ్గరకు ఆటోలో తీసుకువచ్చారు.కాశింస్వామి పరిశీలించి నొప్పి తగ్గుతుంది అని చెప్పాడు.అయితే సాయంత్రం ఏడు గంటలసమయంలో నొప్పి మరింత ఎక్కువై మృతి చెందాడు.అయితే తన భర్తది సాధారణ మరణం కాదని తనకు అనుమానం ఉందని మృతుని భార్య ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని పోస్టు మార్టన్ నివేదిక అందిన తరువాత వాస్తం భయటకు వస్తుందని సీఐ గంగాధర్ తెలిపారు.



# వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు23, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

# 4,500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**అవుకు, ఆగష్టు 23, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని గడమేకల పల్లె గ్రామంలో శుక్రవారం 4,500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు అవుకు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అదేశాల మేరకు డోన్ డిఎస్పీ ఆధ్వర్యంలో బనగానపల్లె రూరల్ సిఐతో కలిసి శుక్రవారం గడిమేకలపల్లె గ్రామంలో రైడ్ నిర్వహించగా అధికమోతాదులో సారాయి, సారాయి తయారుచేసే సామాగ్రి పట్టుబడడంతో అక్కడే ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సారా తయారుచేసినా విక్రయించినా, మట్కా వంటి అసాంఘీక కార్యక్రమాలను ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా పోలీసులకు తగిన సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభల నిర్వహణ



**కొత్తపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం అయా గ్రామ పంచాయితీల వద్ద పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ప్రతే ్యక గ్రామ సభలను అయా గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బందితో నిర్వహించారు. ఇందులో తాగునీటి సమస్య, కరెంటు, బోరింగ్ వద్ద పరిశుభ్రత, రోడ్ల నిర్మాణాలు, పంటకాల్వల ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణం, పక్కాగృహాల ఏర్పాటుకు కృషిచేయాలని సభలో ప్రజలకు అధికారులకు తెలియజేశారు. అధికారులు ఏఏ గ్రామాల్లో ఏఏ సమస్యలు ఉన్నాయని తెలుసుకొని నివేదికలు ఉన్నతాధికారులకు పంపి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అదేవిధంగా ఉపాధి హామి పథకం ద్వారా ప్రజలకు 100 రోజుల పూర్తిపనుల కల్పన ఏఏ పనులు చేయాలి అన్న విషయాలను చర్చించారు. కొత్త పనులను గుర్తించాలని అధికారులకు ప్రజలు కోరారు. కార్యక్రమంలో ఎంపీడిఓ మేరి, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత, సర్పంచ్‌లు శోభలత, మశమ్మ, సరస్వతి, జమిలాబి, ఎంపిటిసి స్రవంతి, రమిజాబి, శివన్న, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం..ఇద్దరు అరెస్ట్..

**కోసిగి, ఆగస్టు 23, ప్రభాతవార్త**



అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను సెబ్ పోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు.. కోసిగి సెబ్ సిఐ మహబూబ్‌బాష నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌బాబులు తమ సిబ్బందితో నదీతీర గ్రామాల్లో దాడులు నిర్వహించగా సాతనూరు గ్రామం సమీపంలోనిపాత పంప్‌హౌస్ దగ్గర గోవిందరాజు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై 8 బాక్సుల టెట్రా ప్యాకెట్లతో వస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లుసిఐ మహబూబ్ బాష తెలిపారు.. అలాగే కోసిగి బస్టాండ్ వెనుక వైపు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కొరివి హనుమప్ప నుండి107 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.. ఈ దాడుల్లో సెబ్ సిబ్బందికె.నాగరాజు, ఎస్.నాగరాజు, మధుసూదన్, శ్రావణ్‌కుమార్, కర్నూలు డిటిఎఫ్ కరుణాకర్, బషీర్, తదితరులు పాల్గొన్నారు..

# రహదారి నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**పాములపాడు, ఆగష్టు 23, ప్రభాతవార్త:** రహదారి నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ కె సురేష్‌బాబు ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈసందర్భంగా శుక్రవారం పోలీస్‌స్టేషన్ అవరణలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ సురేష్ బాబు మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎకి్కంచుకోరాదన్నారు. డ్రైవర్లు యూనిఫాంను ఖచ్చితంగా వేసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు విధిగా ఇన్సురెన్స్ కట్టాలని, లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అతివేగం మద్యం సేవించి ఆటో నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణ గ్రామ సభకు పోటెత్తిన జనం

**కోడుమూరు,ఆగస్టు 23,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ గ్రామ సభకు జనం పోటెత్తారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట జరిగిన గ్రామ సభకు సర్పంచ్ భాగ్యరత్న అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎంపిడివో చంద్రశేఖర్,పంచాయితీ కార్యదర్శి అజయ్ భాస్కర్, ఉపాధి హామి పథకం,ట్రాన్స్ కో అధి కారులు,పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొ న్నారు. అనంతరం జరిగిన గ్రామ సభల్లో సర్పంచ్ భాగ్యరత్న మాట్లాడారు. పట్టణంలో ఆయా కాలనీలల్లో నెలకొన్న సమస్యలను విన్నవించాలని ప్రజలకు సూచించారు. ఈ మేరకు మండల సిపిఐ కార్యదర్శి రాజు పట్టణంలో నెలకొన్న సమస్యల గురించి వివరించారు. స్థానిక 20 వార్డుల్లో ప్రమాదాలకు దారి తీసే విధంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని,షణ్ముఖరెడ్డి నగర్‌లో రస్తాలో అడ్డంగా నిర్మించిన గోడను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా స్థానిక గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షులు డాక్టర్ షాకీర్ పలు సమస్యల గురించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. స్థానిక గ్రంథాలయం నిర్మాణాలకు మంజూరు అయిన నిధులతో వెంకటనే పనులను ప్రారంభించాలన్నారు. అంతే గాక గ్రామంలో ఆయా వీధులల్లో సిసి రోడ్లు లేని చోట వెంటనే నిర్మించాలని, గ్రామంలో ఇసుక తరలింపుపై పకడ్బంధీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రోజు ఎద్దుల బండ్లు,ట్రాక్టర్లు యథేశ్ఛగా ఇసుక తరలిస్తున్నారని, ఇలాగైతే పట్టణంలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తే అవకా శాలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై స్థానిక అధికారులు ఇసుక తరలింపుపై ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్ణ గ్రామ సభ ద్వారా గ్రామాలను అన్ని రంగాలల్లో అభివృద్ధి సాధించే దుకు కూటమి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయ న్నారు. ప్రభుత్వం చూపిస్తున్న చొరవకు ప్రజ లంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ మాదులు,టీడీపీ మండల కన్వీనర్ కోట్ల కవితమ్మ,స్థానిక టీడీపీ నాయకులు కె.ఐ మల్లికార్జున గౌడ్, గోపాల్ నాయుడు,బడెసా గౌడ్, ఎల్లప్ప,కౌలుట్ల,లింగం లక్ష్మయ్యశెట్టి ,వార్డు సభ్యులు ప్రతాప్‌రెడ్డి,ఆకుల రవి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

**గడివేముల, ఆగస్టు23, ప్రభాతవార్త;** శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.రామేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ఒక భారతీయ న్యాయనిపుణుడు అని, రాజకీయ నాయకుడు, సంఘసంస్కర్త, వలసవాద వ్యతిరేక జాతీయ వాది అని చెప్పారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. ప్రకాశం తదనంతరం భాషాపరంగా మద్రాసు రాష్ట్ర విభజన ద్వారా ఏర్పడిన పూర్వ ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ప్రకాశం పంతులను ఆంధ్రకేసరి అని పిలుస్తారని, ఆంధ్రకేసరి అనగా ఆంధ్ర సంహామని అర్థమని చెప్పారు. ప్రకాశం పేరుమీద చాలా ఉన్నతమైన సంస్థలు, ఉన్నతమైన ప్రదేశాలు ఉన్నాయన్నారు. ప్రకాశం పంతులు కష్టపడిన విధానం, కష్టపడి ఉన్నతస్థాయికి ఎలా చేరుకున్నాడో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ ఎంబిఎస్ రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు

-సర ్పంచ్ వేల్పుల జైపాల్



**వెలుగోడు, ఆగష్టు 23, ప్రభాతవార్తః** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జైపాల్ అన్నారు. శుక్రవారం వెలుగోడు గ్రామ పట్టణ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వెలుగోడు గ్రామ పంచాయితీకి రూ.49లక్షల నిధులు వచ్చాయన్నారు. గ్రామ సభలో పారిశుద్ధ్యం, సీసీరోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, నీటి సరఫరా ఏమైనా గ్రామ సమస్యలు వుంటే వాటిపై చర్చించి తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. టిడిపి అమీర్ హంజ, హిదాయత్ అలిఖాన్, ఎల్లాల కృష్ణుడులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఎటువంటి నిధులు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడ దారి మళ్లించి గ్రామ పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే గ్రామ పంచాయితీలకు నిధులను విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కే దక్కిందన్నారు. రాబోవు రోజుల్లో గ్రామ పంచాయితీలకు నిధులు మంజూరయి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. వికలాంగులు 25 శాతం ఉపాధి హామి పనిచేసిన కూడ 100 శాతం కూలీ ఇవ్వాలన్న ప్రభుత్వ నిబంధనలు ఉన్నా స్థానిక ఉపాధి సిబ్బంది అందుకు విరుద్దంగా వికలాంగులకు అనా ్యయం చేస్తున్నారని వికలాంగుల సంఘం నాయకుడు అబ్దుల్ రవూఫ్ ఆరోపించారు. అందులకు ఏపీఓ కొలతల ప్రకారం కూలీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సందర్భంగా బిజెపి నాయకులు రాజశేఖర్‌రెడ్డి ఉపాధి హామి పథకంలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపించారు. ఉపాధి హామి పనికిపోకుండా ఇంటివద్ద వున్న వారికి కూడ ఉపాధి హామి సిబ్బంది హాజరు వేసి వారికి కూడ డబ్బులు ఇవ్వడం జరిగిందని తమవద్ద అన్ని అధారాలు ఉన్నాయన్నారు. ద్వారాక నగర్‌కు చెందిన పలువురు మటన్ మారె ్కట్‌లో కుక్కల బెడద, దోమల బెడద దుర్వాసన ఎక్కువయిందని వర్షం వస్తే కొమ్ముపాలెం నుండి ఆత్మకూరు రోడ్డు ఎక్కేవరుకు నీరు నిల్వ ఉంటుందని ఈసమస్యను పరిష్కరించాలని వారు కోరారు. అదేవిధంగా సీనియర్ పాత్రికేయుడు రఘురాముడు, ఇంటివద్ద నుండి ఆ రోడ్డు మలుపుతిరిగే వరకు సిమెంటు రోడ్డు వేయాలని అర్జీ ఇచ్చారు. పిఆర్ ఏఈ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం వెలుగోడు పట్టణానికి రూ.25 లక్షల సిమెంటు రోడ్డు మంజూరయిందని మరో రూ.52.60 లక్షల సిమెంటురోడ్ల నిర్మాణానికి ప్రపోజల్ తయారుచేయడం జరిగిందన్నారు. గ్రామ సభలో 191 పనులు గుర్తించడం జరిగిందన్నారు. తహశీల్దార్ శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ గ్రామసభల్లో అందరి సమక్షంలో చేపట్టాల్సిన పనులను చర్చించుకొని ఆ పనులను పూర్తిచేసుకోవడం మంచి పద్దతి అన్నారు. ఈకార్యక్రమంలో ఈఓ హరిలీలా, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, టిడిపి నాయకులు మండల శివశంకర్‌రెడ్డి, ఖలీల్ ఖాన్, ఉశేన్, ఏపీఓ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది, బిజెపి నాయకులు ప్రతాపచారి, రాజశేఖర్‌రెడ్డి, జనసేన నాయకులు షాలు బాష, ఎంపిటిసిలు రాజేష్ కుమార్, చాంద్‌బాష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం



**జూపాడుబంగ్లా, ఆగస్టు 23,ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలను తహశీల్దార్ కార్యాల యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అరి ్పంచారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఆంగ్లేయ సాయుధ బలగాలకు గుండెలు చూపిస్తూ ధైర్యం ఉంటే కాల్చుకోండి అని సింహంలా ర్జించి ఆంధ్రకేసరిగా సుప్రసిద్దులైన ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన ప్రకాశం పంతులు ఎంతో కష్ట పడి బారిష్టర్ చదివి స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర ఫోషించారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. ఆయన నిస్వార్థ కర్తవ్యదీక్ష యువతరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సరళ, టిడిపి నాయకులు కడియం పుల్లన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం

**పాములపాడు, ఆగష్టు 23, ప్రభాతవార్తః** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం సేవలు చిరస్మరణీయమని ఆయుర్వేద వైద్యాదికారి సావిత్రి అన్నారు. శుక్రవారం పాములపాడు ఆయుర్వేద వైద్యశాలలో టంగుటూరి ప్రశాకం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి 152వ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుర్వేద వైద్యాధికారి సావిత్రి మాట్లాడుతూ ప్రకాశం పంతులు సామాజిక సంఘ సంస్కర్త అని స్వాతంత్ర్యం కోసం స్వయం పాలనను సూచించారని తెలిపారు. అంతేకాకుండా అక్షరాస్యతను పెంచి పత్రికలను, గ్రంధాలయాలను ప్రొత్సహించారని వివరించారు. రాష్ట్రంలో 14 నెలలు ముఖ ్యమంత్రిగా పనిచేసినప్పటికి తిరుపతిలో వెంకటేశ్వర యూనివర్శిటిని స్థాపించారని వెల్లడించారు. అలాగే ప్రకాశం బ్యారేజిని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. ఈకార్య క్రమంలో కాంపౌండర్ మహబూబ్, ఆయుష్ సిబ్బంది రవి, న్యాయవాది నాగేశ్వర్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు సుధాకర్, నాగరాజు, అంకన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు



**వెలుగోడు, ఆగష్టు 23, ప్రభాతవార్తః** వెలుగోడులో అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు ఏడిఎ ఆంజనేయ దుకాణాదారులకు హెచ్చరించారు. శుక్రవారం వెలుగోడులో ఎరువుల దుకాణాలపై ఆయన అకస్మిక తనిఖీలు నిర ్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, పురుగుల మందులకు సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. శ్రీనివాస, మనగ్రోమోర్, ప్రాథమిక సొసైటి ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. అంతేకాకుండా వెలుగోడు మూడవ రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి ఎరువుల నిల్వలు, అమ్మకాలపై ఆరాతీశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి పవన్ కుమార్, సిబ్బంది నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల గుర్తింపుపై ముగిసిన గ్రామ సభలు



**పాములపాడు, ఆగష్టు 23, ప్రభాతవార్తః** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనుల గుర్తింపుపై గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపీడిఓ గోపికృష్ణ తెలిపారు. శుక్రవారం ఎంపీడిఓ భానుముక్కల గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత ్సరానికి గాను పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పనులు గుర్తించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. వేంపెంటలో సర్పంచ్ మాణిక్యమ్మ, భానుముక్కలలో వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, అయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటీసిలు గ్రామ సభల్లో పాల్గొని గ్రామాల్లో చేపట్టే పనులను గుర్తించి తీర్మాణం చేపట్టారని వివరించారు. ఈగ్రామ సభల్లో ప్రత్యేక అధికారులు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**బనగానపల్లె, ఆగష్టు23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఎస్పీ ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికా రులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాచే ఆలయ అర్చకులు శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. తదనంతరం ఎస్పీని అర్చకులు పూలమాలలు, శాలువతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లోక్‌నాథ్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్వరాజ్‌కై ప్రభుత్వం ముందడుగు

-మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో గ్రామసభల నిర్వహణ

**వెల్దుర్తి,ఆగస్టు23,ప్రభాతవార్త**



గ్రామస్వరాజ్య స్థాపనకై రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప అన్నారు.మండలంలోని 23 గ్రామపం చాయతీల్లో శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలతో కలిసి గ్రామసభలు నిర్వహించారు.మండలంలోని బొమ్మిరెడ్డిప ల్లిలో తహశీల్దార్,పుల్లగుమ్మిలో ఎంపిడిఓ, కలుగోట్లలో పిఆర్ ఏఇ సురేంద్రనాథ్‌రెడ్డి, అల్లుగుండులో ఏపిఓ రాజునాయక్,మండల కేంద్రమైన వెల్దుర్తిలో గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్నతో పాటు జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశ ంకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామాభివృద్ధికి కావలసిన పనులకు సంబంధించి మండల అధికారులు స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసితో కలిసి ప్రతిపాదనలను సిద ్ధం చేసి జిల్లా అధికారులకు మంజూరుకై పంపుతున్నామని తెలిపారు.మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో రోడ్లు,కాలువలు, నీటికుంటలు,త్రాగునీటి పనులు,మొదలగు అభివృద్ధి పనుల గురించి గ్రామసభల్లో చర్చించి నిర్ణయం తీసుకొని ప్రతిపాదనలు పంపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప,విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్,జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశ ంకర్‌రెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వం గౌడ్, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి రామాంజనేయులు,గుంటుపల్లి ఈదులవెంకటరాముడు, మాజీ జడ్పీటిసి ఐజయ్య,వార్డు సభ్యులు షఫి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు23, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా కళాశాలలో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు పెరిగి పెద్దవైతే సకాలంలో వర్షాలు కురుస్తాయని, పాడి పంటలు బాగా పండుతాయన్నారు. చెట్లను చూసి మనిషి నిస్వార్థమైన ఇచ్చే గుణం కలిగి ఉండాలని, ఎన్ని ఆటంకాలు వచ్చినా నిలబడగలిగే ఆత్మస్థైర్యాన్ని చెట్ల నుంచి నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎర్రిస్వామి, ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్, ఉమాదేవి, వెంకటరామిరెడ్డి, రాము, మూర్తి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 23 పంచాయతీల్లో గ్రామసభలు

**కొలిమిగుండ్ల, ఆగస్టు23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని 23 గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపిడివో ప్రసాదరెడ్డి వెల్లడించారు. ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారి ఆధ్వర్యంలో ఉపాధి పనుల సేకరణ పై గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసభల్లో ఆయా శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు సభలకు హాజరైనట్లు ఎంపిడివో తెలియజేశారు.

## గ్రామ స్వరాజ్యానికి కృషిచేస్తాం :అజిత్‌రెడ్డి



**అవుకు, ఆగష్టు 23, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం నందు శుక్రవారం ప్రభుత్వ అదేశాల మేరకు 2024-25 సంవత ్సరానికి అభివృద్ధి ప్రణాళిక పనులు గుర్తింపు ప్రక్రియలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈసందర ్భంగా అవుకు మండల జనసేన నాయకులు అజిత్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ పంచాయితీలను ఆర్థికంగా నిధులు ఇచ్చి ప్రొత్సహించడం జరుగుతుందన్నారు. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామసభ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామ స్వరాజ్యం కృషికోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అవుకు సర్పంచ్ మందా గుర్రమ్మ, ఈఓ ఆశ్వీన్‌కుమార్, ఎంపీడీఓ మల్లిఖార్జు న్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ భారతీదేవి, జనసేన నాయకులు ఎవి ప్రసాద్, అల్లు చిన్న, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కులధృవీకరణ పత్రాల ధరఖాస్తులపై ఆర్డీఓ విచారణ

**వెల్దుర్తి,ఆగస్టు23,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని హోలీయాదాసరికి చెందిన 48 కుటుంబాలు కులధృవీకరణ పత్రాలకై ధరఖాస్తులు చేసుకున్నారు.ఈ ధరఖాస్తులపై విచారణ చేసేందుకు శుక్రవారం కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి వెల్దుర్తికి చేరుకున్నారు.వెల్దుర్తి తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మతో కలిసి వారు నివాసముండే కాలనీకి వెళ్లి వారు చేస్తున్న వృత్తి,గతంలో వారికి ఇచిచన ధృవీకరణపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇవి లేకపోవడంతో తమ పిల్లలు చదువులకు ఇబ్బదులు పడుతున్నారని ఆ కుటుంబీకులు ఆర్డీఓకు విన్నవించు కున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్తానని ఆర్డ ీఓ ఈ సందర్భంగా తెలిపారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

**ఆలూరు రూరల్, ఆగస్టు23, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఆలూరు మండలంలోని అరికెర గురుకులంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శు క్రవారం పాఠశాల ఇన్‌చార్జ్ నరసింహులు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ రాజు, ఉపాధ్యాయులు మనోరాజ్, లక్ష్మన్న, ప్రదీప్‌లు టంగుటూరి ప్రకాశం పంతులు చి త్రపటానికి పూలమాలలువేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి తన రొమ్మును చూపించి ఇక్కడ కాల్చే దమ్ముందా అని అన్నారన్నారు. అందుకు ఆయనకు ఆంధ్రకేసరి బిరుదు ఇచ్చారని గుర్తు చేశారు. మద్రాస్ నుండి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రిగా పనిచేశారని కర్నూలు జిల్లాను రాజధానిగా చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు విద్యాకమిటీ వైస్ చైర్మన్ మొలగవెల్లి చంద్ర పాల్గొన్నారు.

## గ్రేసియాతో శుద్ధిచేసిన మొలకలతోనే అధిక ప్రయోజనం

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 23, ప్రభాతవార్తః** గ్రేసియాతో శుద్ధిచేసిన మొలకలతోనే ఇటు నర్సరీ యజమానులు అటు రైతులకు అధిక ప్రయోజనం చేకూతుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఓ, రాజవేలు ఎన్‌కె పేర్కొన్నారు. మిరప పరిశ్రమలో విజయం అనేది నారు నాణ్యతతో ప్రారంభం అవుతుందని గ్రేసియాతో శుద్ధిచేసిన మొలకలు ఆరోగ్యంగా ఉంటాయని నర్సరీ యజమానులకు మరింత వ్యాపారం జరిగేందుకు ఇది తోడ్పడుతుందని ఎందుకంటే రైతులు వారి నుండి కొనుగోలు చేస్తారని రాజవేలు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోద్రెజ్ ఆగ్రోవెట్ యొక్క గ్రేసియా ఆరోగ్యకరమైన నారు పెంపకంలో చురుకైన విధానాన్ని అందిస్తుందని సరైన సమయంలో సరైన పరిమాణంలో గ్రేసియా వినియోగించుట ద్వారా నర్సరీ యజమానులు ప్రధాన పొలాల్లో మెరుగైన నాట్ల కోసం ఆరోగ్యకరమైన తెగులు లేని నారును నిర్ధారించవచ్చన్నారు. మిరప పంటలకు రెండు ప్రధాన ముప్పులు అయిన తామర, గొంగలి పురుగును సమర్థవంతంగా నియంత్రిస్తుందని తెలిపారు. అనుహ్యా వాతావరణ పరిస్థితుల్లో ఇది మెరుగైన రక్షణ అందిస్తుంది. నర్సరీ యజమానులు తమ నారును తొలి దశల నుండి రక్షించేలా చుసుకోవచ్చు. పంట నాణ్యత మెరుగుపరుస్తుందని దిద్దుబాటు చర్యల అవసరాన్ని తగ్గించవచ్చని రాజవేలు ఎన్‌కె స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**హొలహర్వి, ఆగస్టు23, ప్రభాతవార్త;** గ్రామాలఅభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఈఓపీఆర్‌డీ మల్లికార్జున అన్నారు. శుక్రవారం మండలంలోని బాపురం, విరుపాపురం, గూళ్యం, చింతకుంట తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభలను ఈఓపీఆర్‌డీ మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, నిరంజన్‌కుమార్, శ్రీనివాసులు, రామాంజనేయులు, ఈరన్న, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు



**హొలహర్వి, ఆగస్టు23, ప్రభాతవార్త;** మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని బాపురం, చింతకుంట, గూళ్యం తదితర గ్రామాల్లో వరి, మిరప, పత్తి తదితర పంటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను శుక్రవారం మండలంలోని మెదేహాల్, చింతకుంట గ్రామాల్లో ఏఓ శివశంకర్ పరిశీలించారు. మండలంలో దాదాపు 300 ఎకరాల్లో పంటలు భారీ వర్షాలకు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## నేటి యువత ఆంధ్రకేసరి ప్రకాశం పంతులును ఆదర్శంగా తీసుకోవాలి

**పత్తికొండ,ఆగష్టు 23,ప్రభాతవార్త:** ఆం ధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సబ్‌జైల్ సూపరిన్‌డెంట్ చంద్రమోహన్ తెలిపారు. గురువారం సబ్‌జైల్ నందు ప్రకాశం పంతులు 152వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం సూపరిన్‌డెంట్ మాట్లాడుతు బ్రిటిష్ పరిపసాలనకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపారని యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పని చేశారని, అవినీతికి తావులేకుండా నీతినిజాయితో ప్రజలకు సేవలు అందించి ఆదర్శ వంతమైన జీవితాన్ని గడిపారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి



**గడివేముల, ఆగస్టు23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారంనాడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని వేడుకలను తహసీల్దార్ విద్యాసాగర్, డిప్యూటీ తహసీల్దార్ గురునాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్క అధికారి, విద్యార్థినీ, విద్యార్థులు టంగుటూరి ప్రకాశం పంతులుగారి స్ఫూర్తితో వెనుకబడిన కులాల వారికి తమవంతు సహాయం సహకారం అందించాలని, తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో కూటమి ప్రభుత్వం మార్పులు మొదలు పెట్టిందా?

: ప్రక్షాలన దిశగా కూటమి ప్రభుత్వం
: పేరుకు పోయిన అవినీతిని సస్పెండులతో బయటకు
: కలెక్టరు కార్యాలయం మార్పులు దిశగా అడుగులు
: టెక్కె మార్కెట్ యాడులోకి కలెక్టరు కార్యాలయం..?

**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు అయినప్పటి నుండి మార్పులను మొదలు పెట్టడంతో పాటు అవినీతిని పూర్తిగా బయటకు పంపివేయడానికి సస్పెండుల పర్వం కొనసాగిస్తునే.. ప్రక్షాలన చేయడానికి శ్రీకారం చుట్టడముతో పాటు ఏకంగా నూనెపల్లె వ్యవసాయ పరిశోదనశాలల్లో ఉన్న కలెక్టరు కార్యాలయంను టెక్కెలోకి మార్పు చేయాలనే తలంపుతో ఉన్నట్లు సమాచారం.**

**నంద్యాల, అగస్టు 23, ప్రభాతవార్తప్రతినిధి**

2024లో సంవత్సరము ఓటర్లు తెలుగు దేశం పార్టి జనసేన, బిజేపి కూటిమికి అదికారము కట్టబెట్టుతూ బారీ విజయాన్ని అందించారు. గతంలో ప్రజలు ఇచ్చిన విజయాన్ని ప్రజల కోసమే చేయాలనే సంకల్పముతో ముఖ్యమంత్రి, డిప్యుటి సియంలతో పాటు రాష్ట్రంలోని మంత్రులు పని చేస్తునట్లు కనిపిస్తుంది. అందులో బాగంగా నంద్యాల పట్టణంతో పాటు నంద్యాల జిల్లాకు తలమానికంగా వచ్చిన జిల్లా కలెక్టరు కార్యాలయం, యస్‌పి కార్యాలయం అన్నింటిని టెక్కెలోకి మార్పు చేస్తేమంచిగా ఉంటుందని మంత్రి ఫరూక్ అ దివగా పావులు కదుపుతున్నట్లు సమాచారము. ప్రస్తుతము అక్కడున్న కార్యాలయాలు చాలా దూరముగా ఉన్నాయి దీనికితోడు అక్కడొక్కటి ఇక్కడికొక్కటి ఉన్నాయి. అలా కాకుండ కర్నూలు మాదిరగా అన్ని శాకలు ఒకే చోట చేర్చాలని అలోచిస్తున్నట్లు సమాచారము. దీనికి తోడు కలెక్టరు కార్యాలయం నిర్మాణము చేయాలంటే దాదాపు 10 ఎకరాలుకావల్సి వస్తుంది. దానికి తగ్గటుగా మార్కెట్ యాడులో స్థలము ఉంది. అలాగే గత ప్రభుత్వం హాయంలోనే కలెక్టరు కాంప్లెక్సుకు నిదులు కూడా మంజూరు చేశారు. అయితే స్థలము సేకరణ జరుగ లేదు. దీనితో నంద్యాల నడిబొడ్డున ఉన్న టెక్కె మార్కెట్ యాడు అయితే అని న విదాలుగా పరిపోతుందని అలోచిస్తు అలాగ దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారము. దీనికి తోడు కలెక్టరు కార్యాలయం నిర్మాణమునకు భూమి కొనుగోలు చేయాలంటే అశ మాశి కాదు దాదాపు 10 ఎకరాలకు పైగా కావల్సి వస్తుంది. టెక్క మార్కెట్ యాడు అయితే భూమి కొనాలి న న పని లేకుండా దాదాపు 12 ఎకరాలు విస్థీరములో ఉంది. దానికి తోడు నంద గయల నడిబొడ్డున ఉంది, అందుకే దానిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు సమాచారము. చూద్దాం ఏమి జరుగుతోంది?

## గ్రామంలోని వనరులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

గ్రామంలోని వనరులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ జి, రాజకుమారి గణియా తెలిపారు. శుక్రవారం నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో సర్పంచి కడియం మౌనిక అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామ సమస్యలనుపరిష్కారించేందుకే ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామ సభలు ఏర్పాటు చేస్తోందన్నారు. కుటుంబ జీవనోపాదులు పెరిగి తద్వారా సమాజం గ్రామాభిఇవృద్ధికి చక్కటి ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామంలో మరింత మౌళిక సదుపాయాలు పెంచుకునేందుకు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని వనరులను సమర్థవంతంగావినియోగించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పాటు అంధించాలన్నారు. ప్రభుత్వం ఇటీవలే గ్రామ పంచాయితీలకు రూ.16.85 కోట్లు విడుదల చేసిందన్నారు. గ్రామానికి మంజూరు అయిన నిధులతో పెండింగ్‌లో ఉన్నపనులను చేసుకునే అవకాశం ఉందన్నారు. ఐపాది హామీ పథకం కింద రోజువారి వేతనదారులకు ప్రభుత్వం రూ.300లు ఇస్తుందని కొలతల ప్రకారం పని చేయకలిగితే మెటీరియల్ కాంపోనెంట్ కింద మన గ్రామానికి మరిన్ని నిదులు వస్తాయని, ఉపాధి హామీ కింద 87 రకాల వ్యక్తిగత, సామాజిక అవసరాల పనులు చేసుకోవచ్చు అన్నారు. గ్రామానికి సర్వీస్ రోడ్డు నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి వేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. స్మశాన వాటికకు రోడ్డు, గంగవరానికి సిసి రోడ్డు కనెక్టివిటి, కె.సి. కెనాల్ బ్రిడ్జి మరమ్మత్తులు, ధోభీఘాట్లు, డ్రైన్లు ప్రాధాన్యత క్రమంలో పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో ప్రధానంగా ఇళ్ళకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంటగ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్చించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడి రామచంద్రారెడ్డి, నంద్యాల ఆర్డీవో మల్కిఆర్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బస్తిపాటి నాగరాజు ను కలిసిన డిఎఫ్ఓ శ్యామల



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 23, ప్రభాతవార్తః**

జిల్లా అటవీశాఖాధికారి శ్యామల ఎంపీ బస్తిపాటి నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు మండలం పంచలింగాల లోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిఎఫ్ఓ శ్యామల ఈనెల 30న రాయలసీమ యూనివర్శిటిలో ప్రభుత ్వం నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీని కోరారు. అనంతరం అటవీశాఖకు సంబంధించిన పలు సమస్యలను ఆమె ఎంపీ నాగరాజుతో చర్చించారు.

## పత్తికొండను అభివృద్ధి పథంలో నడిపిద్దాం -ఎమ్మెల్యే



**పత్తికొండ, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

పత్తికొండను అభివృద్ధి పథంలో నడిపిద్దామని నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఇ.శ్యాంకుమార్‌బాబు తెలిపారు. శుక్రవారం పత్తికొండ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కొమ్ము దీపిక అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గానికి గ్రామ సభ ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 కోట్లు మంజూరు అయ్యాయని, అందులో పత్తికొండ మండలానికి రూ.2 కోట్లు విడుదల చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దాని ద్వారా సిసి రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పక్కీరప్ప, ఏ.పి.వో.వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు, ఆగష్టు 23, ప్రభాతవార్తః**

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని ఇస్కాల ఎత్తిపోతల పథకం నుండి ఎమ్మెల్యే జయసూర్య నీటి విడుదల చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాలతో బీడు భూములు సస్యశ్యామలం అయ్యాయని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకం నిర్వహణ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా నిర్వహణను చేపట్టాలని సూచించారు. అధికారులు, రైతులు సమన్వయంతో నీటి విడుదల చేపట్టి పంటలను సాగుచేసుకోవాలన్నారు. ఇస్కాల ఎత్తిపోతల పథకం ద్వారా చెలిమిల్ల, ఇస్కాల, దుద్యాల గ్రామాల్లోని పొలాలకు సాగునీరు అందుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో చిన్న నీటి పారుదల అభివృద్ధి సంస్థ అధికారులు, టిడిపి నాయకులు హరినాథ్‌రెడ్డి, నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, జనసేన రాము, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపి విధ్వంస పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం- ఎమ్మెల్యే

**గ్రామసభ ప్రారంభంలోనే మైక్ బంద్**

**- అధికారులపై ఆగ్రహం**



**జూపాడుబంగ్లా, ఆగస్టు 23, ప్రభాతవార్త**

వైసీపి విధ్వంస పాలనలో పంచాయితీ వ్యవస్థ, ప్రజా సంక్షేమం నిర్వీర్యమైందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ పదజకం గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నిర్ణయాలకు గ్రామ సభలతో శ్రీకారం చుట్టి వారికి జవాబుదారీగా ఉండాలనేదే ఈనాటి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్ పాలనలో సర్పంచ్‌లు బిచ్చమెత్తుకున్న దుస్థితిని చూశామన్నారు. కేంద్రం గ్రామ పంచాయితీలకు విడుదల చేసిన నిధులను సైతం జగన్ తన అకౌంట్లోకి మళ్లించుకున్నారని ఆరోపించారు. వైసీపి ప్రభుత్వం ఐదేళ్ళ పాలనలో గ్రామాల్లో ఒక సిసి రోడ్డు కూడా వేయలేదని మండిపడ్డారు. టిడిపి గ్రామ పంచాయితీల అభివ ృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. పనికి రాకుండా వచ్చినట్లు హాజరు వేయించుకుని నిధులు స్వాహా చేశారని, ఉపాధి నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పదజకం నిధులతో గ్రామాల అభివ ృద్ధి చెందాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వ ృద్ధాప్య పెన్షన్లు 3 వేల నుండి4 వేలకు పెంచడం జరిగింద న్నారు. నందికొట్కూరులో త్వరలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధిరి ఎంఎంవి రాజు, ఏపిడి అన్వర్ బేగమ్, ఎంపిడిఓ నూర్జాహాన్, తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిపి సువర్ణమ్మ, సర్పంచ్ మోటు బాలయ్య, సిఐ సుబ్రమణ్యం, ఎంపిటిసి మోతే వెంకటమ్మ, ఎపిఓ గౌరీబాయి, పిర్ఆఎఈ బషీర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర, నాయకులు జంగాల పెద్దన్న, బాబు, జంగాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రారంభంలోనే మైక్ బంద్ :**

**అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధిహామీ పదజకం గ్రామ సభలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారి పోతున్నాయి. మండల కేంద్రమైన జూపాడుబంగ్లా లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉపాధిహామీ పదజకం గ్రామ సభ ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఆదిలోనే హంస పాదు అన్న ఛందంగా గ్రామ సభ ప్రారంభంలోనే మైక్ బంద్ కావడంతో కార్యదర్శి శాంతయ్యపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం సభలో ఆసీనులైన వారిని మాట్లాడమని చెప్పకుండా డైరెక్టుగా ఎమ్మెల్యేను మాట్లాడమని చెప్పడంపై పిఎస్ పై ఎమ్మెల్యే మండిపడ్డారు. దీంతో పిఎస్ ప్రోటోకాల్ ప్రకారం సర్పంచ్‌తో మాట్లాడించడంతో సభ సజా వుగా జరిగింది. దాదాపు అర గంట సేపు మైకు పనిచేయకుండా పోవడం అధికారులు పనితీరు ఎలా వుందో ఇట్టే అర ్థమవుతుంది. సభలో అధికారులే ఎక్కువగా కనపడడం, జనం లేకపోవడం గ్రామ సభ అట్టర్ ఫ్లాప్ అయినట్లైంది. రెండు నెలల క్రితం స్మశానంలో జంగిల్ క్లీయరెన్సు చేయమని ఏపిఓను ఆదేశించినా పట్టించుకోకపోవడంతో ఏపిఓ గౌరీబాయిపై ఎమ్మెల్యే మండిపడ్డారు.

## లోపించిన పారిశుద్ధ్యం..

**- పట్టించుకోని అధికారులు**



**హాలహర్వి, ఆగస్టు23, ప్రభాతవార్త;** మండలంలోని విరుపా పురం గ్రామంలో పారిశుధ్య లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య లోపం వల్ల రాత్రి సమయంలో దోమలు బెడద ఎక్కువగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలని కోరుతున్నారు.

## ముగిసిన సంగమేశ్వరం ఫుడ్‌కోర్ట వేలం

**నంద్యాల, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

ఏపి టూరిజం నంద్యాల జిల్లాల పర్యాటక శాఖ అధీనంలో ఉన్న కొత్తపల్లి మండలం సంగమేశ్వరం నందు జిల్లా పర్యాటక శాఖకు చెందిన ఫుడ్ కోర్ట్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. వేలం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో రూ.2.25,000లకు అధిక మొత్తంతో ఆత్మకూరుకు చెందిన వి.హారి కేశవా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సమాచార శాఖ పర్యాటక శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ బాబోయ్ కుక్కలు

**ఆలూరు రూరల్, ఆగస్టు23, ప్రభాతవార్త:**

ఆలూరులో ప్రధానంగా కుక్కల బెడద ఈ మధ్య ఎక్కువైపోయింది. కోయనగర్, కోటవీధి, మెయిన్ బజార్ ప్రాంతంలో ఉదయం, సాయం త్రం వాకింగ్ చేసే వ్యక్తుల పై చాలాసార్లు కుక్కల దాడులు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదు. ఇకపోతే స్కూల్ టైమ్‌లో సెయింట్ జోసఫ్ స్కూల్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ఉదయం విద్యార్థులు స్కూల్‌కు వచ్చే సమయంలో 10 నుండి 20 కుక్కలు రోడ్డు మీద కొట్లాడుకుంటూ విద్యార్థుల మీద దాడిచేసిన ఘటనలు చాలానే ఉన్నాయి. అయినా కూడా పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. ఇంటి ముందు ఆడుకుంటున్న పిల్లలను వీధి కుక్కలు వదలడంలేదని ఇటీవలే మనం సోషల్ మీడియాలో చూస్తూనే ఉన్నాం. అయితే విద్యార్థులను వారి తల్లిదండ్రులు పనులు మానుకుని ఉదయం పూట స్కూల్‌కు వచ్చి వదిలేసి వెలుతున్నారు. అయితే జరగనిది జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి తప్పా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు ఇప్పటికైనా జరగరనిది జరగక ముందే పంచాయతీ అధికారులు పట్టుకుని ఎక్కడైనా వదలాలని ప్రజలు కోరుతున్నారు.



## విజిబుల పోలీసింగ్ ఎన్ఫోర్స్మెంట్‌తో విస్తృతంగా వాహనాలు తనికీ



**నంద్యాల, అగస్టు 23, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా బిజిబుల పోలీసింగ్ ఎన్ఫోర్స్మెంట్లఓ బాగంగా విస్తృతంగా వాహనాల తనికీలు పోలీసులు చేపట్టారు. జిల్లా యస్పిఇ అదిరాజ్‌సింగ్ రానా అదేశాల మేరకు నంద్యాల జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్‌లో సిఐలు, యస ఃలు, డియస్‌పిలతో సమా వాహనాలు విస్తృతంగా తనికీ చేస్తున్నారు. మద ్యం సేవించి వాహనం నడుపుతున్న వారకిని పట్టుకుని 23 కేసులు నమోదు చేయడం జరిగింది. మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 114 మందిని కనుగోని వారిపై కేసులు నమోదు చేశారు. వాహనాల రాకపోకలుకు అంతరాయం కలిగిస్తున్న పుట సాత్ మరియు రోడ్డుపై వాహనాలు పెట్టి క్రయ విక్రయాలు చేస్తున్న 50మందిపైకేసు పెట్టారు. వాహనాలు తనికీలో బాగంగా నంద్యాల 1టౌన్ సిఐ, సుదాకరరెడ్డి, శిరువెల్ల సిఐ వంశీధర్ కోవెలకుంట్ల సిఐ హనుమంతునాయక్‌లు ఉన్నారు.

## కోసిగి ఎస్ఐగా చంద్రమోహన్ పదవీబాధ్యతలు..

**కోసిగి, ఆగష్టు 23, ప్రభాతవార్త**



కోసిగి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా చంద్రమోహన్‌ను జిల్లా ఎస్పీ నియమించడంతో శుక్రవారం ఆయన పదవీబాధ్యతలను స్వీకరించారు.. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన సతీష్‌కుమార్ కర్నూలు విఆర్‌కు బదిలీ కావడంతో నంద్యాల జిల్లా నాంచర్ల పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న చంద్రమోహన్ బదిలిపై కోసిగికి రావడం జరిగింది.. ఈ మేరకు చంద్రమోహన్ స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించగా, సిబ్బంది ఆయనకు సాదరంగా గౌరవ వందనంతో ఆహ్వానం పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలంలో శాంతి, భద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ శక్తి వంచన లేకుండా ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించండి..

**- చేతులు కలుపుదాం..అభివృద్ధిని సాధించుకుందాం..**

**కోసిగి, ఆగష్టు 23, ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి చేతులు కలుపుకుని గ్రామాన్ని అభివృద్ధి పరుచుకోవాలని, ముఖ్యంగా గ్రామాబి వృద్ధి కోసం అందరుసహకరించాలని మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ కోరారు..2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మేజరుగ్రామం కోసిగిలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనుల గురించి ప్రణాళికను తయారు చేసేందుకు గ్రామ సభను స్థానిక పంచాయతీకార్యాలయ ఆవరణంలో సర్పంచ్ అయ్యమ్మ అధ్యక్షతన, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్బంగా సర్పంచ్ అయ్యమ్మ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కొత్తగా ప్రణాళికను ప్రజల భాగస్వామ్యంతో తయారు చేసే విధంగా వివరాలను తెలియజేయాలన్నారు.. ముఖ్యంగా గ్రామంలో నెలకున్న సమస్యలనుపరిష్కారించే దిశగా రాష్ట్ర ప్రభుత ్వం కార్యచరణ ప్రణాళికను చేపట్టిందన్నారు.. ఇందుకోసం ప్రతి ఒక్కరు చేతులు కలిపి ముందుకురావాలని పిలుపునిచ్చారు..స్వచ్ఛ కోసిగిగా మార్చేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం పట్లప్రతి ఒక్కరు బాధ్యత వహించి భాగస్వామ్యులు కావాలన్నారు.. అనంతరం గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించివివరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, ఎంపీటీసీ రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ మల్లికార్జునరెడ్డి, మేజరు కార్యదర్శితిరుమలేశరెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్యరాజు మాజీ జెడ్‌పిటిసి తోవి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, భరత్వాజ శెట్టి, నర్సారెడ్డి, వీరారెడ్డి, మహాదేవ, తదితరులు పాల్గొన్నారు..

## గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం గ్రామసభలు

: రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13326 పంచాయితీల్లో ఒకే రోజు గ్రామసభలు
: ఉపాది హామీ పథకము దా ్వరా 4500 కోట్ల నిదులు
: 9కోట్ల పనిదినాలు 54లక్షల కుటుంబాలకు ఉపాది



**నంద్యాల, అగస్టు 23, ప్రభాతవార్తప్రతినిధి**

గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13326 గ్రామ పంచాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామ పంచాయితీల పునరుజ్జీవానికి నాంది పలికారు. రాష్ట్రంలో పంచాయితీను దేశానిక పట్టు కొమ్మలుగా తయారు చేయడానికి 5 సంవత్సరాలుగా మూల పడిన పంచాయితీ వ్యవస్థను మళ్లి జీవము పోశారు. దేశంలోనే మొదటి సారిగా బారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించడము ఇదే ప్రదమమం దానికి తోడు కేంద్రము మంజూరు చేస్తున్న ఉపాది నిదులు పక్క దారి పట్టకుండా కేవలము గ్రామ పంచాయితీలకే చెందే విదముగా ప్రణాళికలు తయారు చేసి వాటిని అయా ఉపాది కూలీలకు ఖర్చు పెట్టాలనే సంకల్పముతో ఉపాది నిదులు 4500కోట్లు విడుదల చేయడము విశేషము కూలీలకు 87రకాల పనులు కల్పిస్తు 9కోట్ల పనిదినాలు చూపించనున్నారు. ఇందలో రాష్ట్ర వ్యాప్తంగా 54లక్షల కుటుంబాలకు జీవనోపాది కల్పించనున్నట్లు అయా గ్రామా ప్రతే ్యక అదికారులు చెబుతున్నారు. గ్రామాలకు అదాయం అబివృద్ధి పెంచేలా ప్రణాలికలు రూపొందిస్తున్నామని స్పెషల్ అఫీసర్లు చెబుతున్నారు. దేశంలో పంచాయితీ వ్యవస్థ మొదలు పెట్టిన రెండవ రాష్ట్రం అంద్రప్రదేశ్ అని చెప్పారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**కొలిమిగుండ్ల, ఆగస్టు23, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామ సమీపంలోని అ ల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ వద్ద అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా దాడిచేసి 113 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తుమ్మలపెంట గ్రామానికి చెందిన యాతం పెద్దిరెడ్డి అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్నాడన్న సమచారంతో దాడిచేసి అరెస్ట్ చేశామన్నారు.

## గత ఐదేళ్లలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం..!

**- మండిగిరి, బైచిగేరి గ్రామసభల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ**

**- కూటమి ఎమ్మెల్యే పార్థసారథి సహకారంతోనే ఆదోని అభివృద్ధి**



**ఆదోని, ఆగస్టు23, ప్రభాతవార్త;**

గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఉపాధిహామీ పథకం పనులపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలలోని బైచిగేరి గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో గుడిసె ఆదికృష్ణమ్మ పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్లలో గ్రామ పంచాయతీలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశరన్నారు. గ్రామ స్వరాజ్యం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజలను భాగస్వాము లను చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధిహామీ పథకం కింద పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. టీడీపీ గతంలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, రానున్న రెండు, మూడేళ్లల్లనే పూర్తిస్థాయిలో సీసీ రోడ్లను నిర్మిస్తామన్నారు. మండలంలోని ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు ఇస్తామన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్‌లు ఇచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధిపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టిందన్నారు. పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ొనదైన మార్క్ చూపిస్తున్నారన్నారు. ఏ ప్రభుత్వమూ ఇప్పటివరకు తీసుకోని నిర్ణయాన్ని స్వాతంత్ర్య దినోత్సవం రోజున పవన్ నిధులు కేటాయించారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునేందుకుగానూ గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధులను వంద నుంచి రూ.10 వేలు, రూ.250 నుంచి రూ.25 వేలకు పెంచుతూ పవన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. అలాగే దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్నారన్నారు. మొత్తానికి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ నాయక్, డీఎల్‌పీఓ నూర్జహాన్, పంచాయతీ కార్యదర్శి చంద్ర, మిగతా అధికారులు, టీడీపీ నాయకులు చౌదరి, స్వామి, మండిగిరి బాబురావు, మురళి, రవి, బీజేపీ నాయకులు మహేష్, ఉలిగప్ప, జనసేన ప్రకాష్, ప్రజలు పాల్గొన్నారు.